క్లుప్తంగా

నేడు నృసింహుని కానుకుల లెక్కింపు

మంగళగిరి: శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ ఎగువ, దిగువ సన్నిధులు, ఉపాలయం శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకుల లెక్కింపును శనివారం నిర్వహించనున్నట్లు ఈవో ఏ. రామ కోటిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ దిగువ సన్నిధిలోని ముఖ మండపం లో నిర్వహించే లెక్కింపులో ఆసక్తి కలిగిన భక్తులు పాల్గొనవచ్చని ఆయన సూచించారు.

నేడు స్వామినాథన్ సంస్మరణ సభ

తాడేపల్లి రూరల్ : వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ సంస్మరణ సభను శనివారం ఉదయం 10 గంటలకు సంఘ రాష్ట్ర కార్యాలయం (కేబీ భవన్)లో నిర్వహించ నున్నట్లు ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘం నాయ కులు హాజరుకానున్నారని ఆయన పేర్కొ న్నారు. రైతులు, సంఘం నాయకులు తప్పనిస రిగా హాజరు కావాలని ఆయన కోరారు.

అమర వీరుల త్యాగాలు మరువలేనివి



ఫిరంగిపురం: దేశ స్వాతంత్య్రం కోసం పోరాటాలు చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని హెచ్ఎం కమల్ మోహన్ పేర్కొన్నారు. మండలంలోని వేమవరంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో మేరా మాటి.. మేరా దేశ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. దీనిలో భాగంగా విద్యార్థులు పవిత్ర మట్టిని సేకరించారు. అనంతరం విద్యార్థులు అల్లూరి సీతారామరాజు, రాణీ రుద్రమదేవి, భగత్‌సింగ్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఏకపా త్రాభినయాల్ని ప్రదర్శించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రవి, సుందరావు, వేళంగిణీరెడ్డి, ప్రభాకర్, భారతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



మంగళగిరి: చినకాకాని హాయ్ ల్యాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుం ది. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... శుక్రవారం తెల్లవారుజా మున గుంటూరు నుంచి విజయవాడ వెళుతున్న గుర్తు తెలియని వాహనం రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న సుమారు 40 ఏళ్ల వయస్సున్న మహిళను ఢీకొట్టి వెళ్లిపోయింది. మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. సమా చారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మల్లేశ్వరస్వామి ఆదాయం రూ. 5,55,864



మంగళగిరి: నగరంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామికి(శివాలయం) ఆరు నెలలకు గానూ రూ 5,55,864 ఆదాయం వచ్చినట్లు ఈవో ఏ. రామకోటిరెడ్డి తెలిపారు. ఆలయ ఆవరణలో శుక్రవారం శివాలయం, శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి ఆలయాల ఆదా యాన్ని లెక్కించారు. శ్రీ ప్రపత్తి ఆంజనేయ స్వామి ఆలయానికి రూ 1,55,517 సమకూరి నట్లు ఈవో తెలిపారు. లెక్కింపులను కాజ గ్రూపు దేవాలయాల ఈవో పి. వెంకటరెడ్డి పర్యవేక్షించారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సాయం



తాడేపల్లి రూరల్ : దుగ్గిరాల మండలంలోని పెనుమూలిలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ శుక్రవారం చలంచర్ల వెంకటస్వామి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, రూ. 10వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. నగదును దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గరిక రమేష్ చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అంద జేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు షేక్ నజీర్, బన్నారావూరి రాం బాబు, రవీంద్రరెడ్డి, రంగారెడ్డి, అన్నబత్తుని భూషయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో సీఎం జగన్‌కు సాటిలేరు

- వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



పనులను ప్రారంభిస్తున్న కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: అవినీతి రహితంగా అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చేరవేయడంలో సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మించిన ముఖ్యమంత్రి దేశంలో మరెవరూ లేరని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. తుళ్లూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రూ.4.50 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లతో పాటు ఆధునీకరణ పనుల్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతున్న సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాల్ని నెరవేర్చేందుకు నాయకులు, కార్యకర్తలతో పాటు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాల్ని తెలుసుకున్న ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్నాల పథకాల ద్వారా ప్రతి పేదవాడీ ఇంటిలో చిరునవ్వులు కురిపించారని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగినప్పుడు తమకు లభించిన ఆదరణే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప మనసున్న మహా నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో అత్యంత ప్రజాదరణతో 175/175 సీట్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి, మళ్లీ సీఎం పీఠంపై జగన్‌ను కూర్చోబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆలోకం సురేష్, శృంగారపాటి సందీప్, మాజీ మండల అధ్యక్షుడు బత్తుల కిశోర్, ఆరేపల్లి జోజి, నేలపాటి నాగేంద్ర, కొప్పుల శేషగిరిరావు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

సీనియర్ సివిల్ జడ్జి నాగరాజా



కోర్టు ఆవరణను పరిశీలిస్తున్న న్యాయమూర్తులు

మంగళగిరి: కోర్టు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి నాగరాజా అన్నారు. మంగళగిరి కోర్టు ప్రాంగణంలో శుక్రవారం స్వచ్ఛభారత్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి నాగరాజా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని ఉన్నత న్యాయస్థానం నుంచి ఆదేశాలు వస్తున్నప్పటికీ మంగళగిరి కోర్టుల పరిధిలో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు, వాటర్ బాటిల్స్ పడేయడం సరికాదని సూచించారు. కోర్టు ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, వ్యర్థాలు కనిపించకూడదని సిబ్బందిని ఆదేశించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్.వి. రామకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడరాదన్నారు. అది భూమిలో ఇంకాలంటే వందల సంవత్సరాలు పడుతుందని, ప్లాస్టిక్‌కు బైబై చెప్పాలని తెలిపారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. శ్రీ ప్రత్యూష మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో ఉమ్మి, వ్యర్థాలు వేసినా జరిమానా విధిస్తామని చెప్పారు. కోర్టు ప్రాంగణం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని తెలిపారు. పరిశుభ్రతకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె. లెనిన్‌బాబు, బి. నాయుడమ్మ, ప్రతినిధులు తోట నరసింహారావు, కె. స్వరూపారాణి, టి. రాజ్యలక్ష్మి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా పూర్ణాహుతి



తాడేపల్లి రూరల్ : సీతానగరంలోని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఉపాలయమైన శ్రీమద్వీరాంజనేయ సమేత శ్రీ కోదండరామ స్వామి దేవాలయం పవిత్రోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించారు. రాష్ట్ర దేవదాయ శాఖ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, సీత డైరెక్టర్ డి. రామచంద్రరావు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు నిడమర్రు విద్యార్థులు




మంగళగిరి: కర్నూలులో అక్టోబర్ 1, 2 తేదీల్లో జరిగే రగ్బీ పోటీలకు నగర పరిధిలోని నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ఎస్. వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఇటీవల జరిగిన గుంటూరు జిల్లా రగ్బీ పోటీల్లో మైలా శివ గాయత్రి, ఎస్. కల్యాణి, డి. అఖిల్ సత్తా చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు పీడీ నూతక్కి రవి, గుంటూరు జిల్లా రగ్బీ అసోషియేషన్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వై. సుజాత, పీఎంసీ చైర్మన్ పి. రాంబాబు అభినందనలు తెలియజేశారు.

కొండ పోరంబోకులో ఆక్రమణల నిలిపివేత



నిడుముక్కల(తాడికొండ): నిడుముక్కలలోని సర్వే నంబర్ 259లో ఉన్న కొండ పోరంబోకులో ఆక్రమణల్ని శుక్రవారం రెవెన్యూ అధికారులు నిలిపివేయించారు. సుమారు అర ఎకరం స్థలాన్ని చదును చేసి ఆక్రమించేందుకు సిద్ధం చేయగా, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్ర బాబు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆక్రమణల్ని నిలిపి వేయించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల ఆక్రమణ నేరమని, ఇకపై అలాంటివి జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్వో మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 3 లక్షల కరెన్సీ అలంకరణలో గణనాథుడు



కరెన్సీ నోట్లతో అలంకరించిన గణనాథుడు

మంగళగిరి: నగర పరిధిలోని యర్రబాలెం చెరువు సెంటర్‌లో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాన్ని శుక్రవారం రూ. 3లక్షల కరెన్సీ నోట్లతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా గణనాథుడి గ్రామోత్సవం

నగర పరిధిలోని యర్రబాలెంలో బాలగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి గ్రామోత్సవాన్ని నిర్వాహకులు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనకతప్పెట్లు, మేళతాళాల సందడి మధ్య భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి లడ్డూలకు వేలం పాట నిర్వహించారు. 21 కేజీల లడ్డూను చిమటా నవీన్ కృష్ణ రూ. 21వేలకు, 13 కేజీల లడ్డూను నందివెలుగుకు చెందిన రమేష్ రూ. 11వేలకు, 11 కేజీల లడ్డూని యర్రబాలేనికి చెందిన శీలం రమణ రూ. 10 వేలకు దక్కించుకున్నారు.

కేఎల్‌యూలో కంటి వైద్య శిబిరానికి స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

తాడేపల్లి రూరల్ : వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ హాబీ క్లబ్ ప్రొఫెసర్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్. శుభకర్‌రాజు మాట్లాడుతూ సత్తెనపల్లిలోని హెల్ప్ ఫౌండేషన్, చెరుకుపల్లిలోని కామాక్షి ఐ కేర్ సహకారంతో శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు ఎక్కువగా ల్యాప్‌టాప్, కంప్యూటర్, మొబైల్ ఫోన్లకు అలవాటు పడడం వల్ల కంటి సమస్యలు వస్తున్నాయని చెప్పారు. యూత్ రెడ్‌క్రాస్ ప్రొఫెసర్ ఇన్‌చార్జి కటారి సుకీర్తి మాట్లాడుతూ జీవితాంతం కంటిచూపు మెరుగ్గా ఉండాలంటే విద్యార్థులు గంటల తరబడి స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు ఉపయోగించకూడదని తెలిపారు. విటమిన్-ఏ అధికంగా లభించే ఆహార పదార్థాల్ని తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ.వి.ఎస్. ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, సాక్ డైరెక్టర్ సాయి విజయ్, వైద్యుడు వాసుదేవ్, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, డాక్టర్ వెంకటేశ్వరరావు, కో- ఆర్డినేటర్ సత్యనారాయణ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



చెక్కును కుటుంబానికి అందజేస్తున్న రాజేంద్ర కుమార్

తాడికొండ: కరోనాతో కుటుంబంలోని ఇద్దరు కుమారుల్ని కోల్పోయిన కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.4 లక్షల ఆర్థిక సాయం అందించిన ఘనత మంగళగిరి పట్టణం రత్నాల చెరువులో జరిగింది. వైఎస్సార్ సీపీ కార్యకర్త బొట్టు రవి ఇద్దరు కుమారులు కరోనాలో మరణించారు. ఇంటికి ఆసరాగా నిలుస్తారనుకొని కోటి ఆశలతో కలలుగన్న ఆ కుటుంబానికి కరోనా మరణం శాపంగా నిలవడంతో, బాధితులు బాపట్ల ఎంపీ నందిగం సురేష్ దృష్టికి తమ దుస్థితిని తీసుకెళ్లారు. విషయాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన బాధిత కుటుంబానికి రూ.4 లక్షల ఆర్థిక సాయం అందజేస్తూ చెక్కులు పంపారు. ఎంపీ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన వ్యక్తిగత సహాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు బేతపూడి రాజేంద్ర చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న తమకు చేయూతనందించిన సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ సురేష్‌కు కృత/ తలు తెలిపారు. కార్యక్రమంలో దళిత నాయకులు నూతక్కి జోషి, ఏఎన్‌యూ విద్యార్థి నాయకుడు పిడతల అభిషేక్ పాల్గొన్నారు.

రూ. 1.70 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ



లడ్డూను దక్కించుకున్న గ్రామస్తుడు కంది శ్రీనివాసరెడ్డి

పొన్నెకల్లు(తాడికొండ): మండలంలోని పొన్నెకల్లు అలుగు సెంటర్‌లో యువత ఏర్పాటు చేసిన చవితి పందిరిలో శుక్రవారం స్వామి ప్రసాదానికి వేలం పాల నిర్వహించారు. 28.5 కేజీల లడ్డూను గ్రామానికి చెందిన కంది శ్రీనివాసరెడ్డి రూ.1.70 లక్షలకు పాడుకున్నారు. 11 రోజుల పాటు దేదీప్యమానంగా సేవలందుకున్న గణనాథుడు విశేష పూజల అనంతరం నిమజ్జనానికి తరలించారు. మేళతాళాల నడుమ గణపతి లడ్డూను వేలందారుడు ఇంటి వద్దకు తరలించారు.

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

మంగళగిరి: పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పి. శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. నగర పరిధిలోని ఆత్మకూరులో శుక్రవారం యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లారు. పోషకాహార లోపం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల్ని గ్రామస్తులకు వివరించారు. పాలు, గుడ్లు, చిరుధాన్యాలు, పండ్లు , కాయకూరలు తీసుకోవడం వల్ల వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లను వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, ప్రో వీసీ డాక్టర్ ఏ.వి.ఎస్. ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావుతో పాటు పలువురు ప్రొఫెసర్లు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఉచిత పరీక్షలు



ఫిరంగిపురంలో సర్వే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఫిరంగిపురం: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేయనున్నట్లు ఫిరంగిపురం పీహెచ్‌సీ సెక్టారు వైద్యురాలు పి. ఎస్తేరురాణి పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు వేములూరిపాడు , అమీనాబాద్ గ్రామాల్లో శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, అనారోగ్యాల బారిన పడిన వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వైద్యురాలు ఎస్తేరురాణి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారి పేర్లు యాప్‌లో నమోదు చేసి, జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామంలో నిర్వహించే వైద్య శిబిరంలో పరీక్షలు చేసి మందులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి, హెచ్ఎస్ బాబూరావు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళగిరిలో...

నగరంలోని తొమ్మిది వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహించారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యల్ని గుర్తించారు. పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రంగా ఉన్నవారిని ప్రభుత్వాసుపత్రులలో చేర్పి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యానికి రక్ష

తాడేపల్లి రూరల్ : ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ తాడేపల్లి జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని 1,15,14 సచివాలయాల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ఇంటికే వైద్యులు వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఈ సేవల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మేడా వెంకటేశ్వరరావు, చిన్నబోతుల దుర్గారావు, తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బత్తుల దాసు, అప్పికట్ల సంపూర్ణ పార్వతి, సచివాలయం గృహ సారథి షణ్ముఖరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మేడికొండూరులో...

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.నరేష్ తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇంటింటికీ తిరుగుతున్న వైద్య బృందం, షుగర్, బీపీ, మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నరేష్, ఏఎన్ఎం రత్నకుమారి, ఎంపీహెచ్‌వో అశోక్‌కుమార్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెటీరియల్స్ సైన్స్‌తో విప్లవాత్మక ప్రగతి



డాక్టర్ వాఘ్మారేకు జ్ఞాపికను ప్రదానం చేస్తున్న రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్

మంగళగిరి: మెటీరియల్స్ సైన్స్‌తో అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక ప్రగతి సాధ్యమని బెంగుళూరు అకాడమి ఆఫ్ సైన్స్ ప్రెసిడెంట్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఉమేష్ వాఘ్మారే తెలిపారు. పాలిమర్స్, సిరామిక్స్, ఐరన్, స్టీల్ వంటి మెటీరియల్స్‌తో ముడిపడ్డ వివిధ రంగాలు ఎంతో పురోగతిని సాధించాయని చెప్పారు. మండలంలోని నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం మెటీరియల్స్ టెక్నాలజీపై జరిగిన చర్చా గోష్టిలో డాక్టర్ ఉమేష్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. వివిధ రకాల రసాయన మూలకాలు, వాటి స్వరూపాలు, ప్రయోజనాలు, సొసైటీ ప్రగతికి దోహదబడిన అంశాల్ని వివరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో కంప్యూటేషనల్ అండ్ ఇంటిగ్రేటెడ్ సైన్సెస్ సెంటరు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు, రీసెర్చ్ స్కాలర్స్‌కు నూతన పరిశోధనలు, ఆవిష్కరణ అంశాల్లో పలు సూచనలు చేశారు. దేశ సమగ్ర ప్రగతికి దోహదపడే వినూత్న కార్యక్రమాల్లో నిమగ్నమయ్యేలా పరిశోధకులు విద్యార్థుల్ని ప్రేరేపించడం యూనివర్సిటీ విశిష్ట ఉపన్యాస కార్యక్రమ లక్ష్యమని సలహాదారు డాక్టర్ వజ్జా సాంబశివరావు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ వాగ్మేర్‌కు రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. ప్రేమ్‌కుమార్, డీన్ డాక్టర్ రంజిత్ చాపాలు జ్ఞాపికను ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, డీన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మంగళగిరి: స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ కనబరచిన నవులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ సాంబశివరావు శుక్రవారం తెలిపారు. ఖోఖో, కబడ్డీ పోటీలకు పి. విజయలక్ష్మి, పి. నాగచరణ్, ఈ. దేవకీబాయి. రిఖిత, అమృత, ఎస్కే అప్సనా బేగం, భువనేశ్వరి, కె. ఎలిజిబెత్ రాణి, పి. ఆస్మా, వి. రాజా, దుర్గాప్రసాద్, కె. గౌతమ్, జి. తేజలు అర్హత సాధించినట్లు చెప్పారు. అథ్లెటిక్స్ విభాగంలో పి. విజయలక్ష్మి 400, 800, 1500, 3 కిలోమీటర్లలో ప్రథమ స్థానంతో పాటు లాంగ్ జంప్‌లో రెండో స్థానంతో జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వివరించారు. 400, 600 మీటర్ల రన్నింగ్‌లో పి. నాగచరణ్ ప్రథమ, ఈ. దేవకీబాయి లాంగ్ జంప్, డిస్కస్ త్రోలలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. హైజంప్‌లో టి. రిఖిత ప్రథమ, వై. అమృత హైజంప్‌లో ద్వితీయ, ఎస్కే అప్సానా బేగం షాట్‌పుట్ త్రోలో ద్వితీయ, టి . నాగశిరోమణి లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానాలు సాధించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. విద్యార్థుల్ని ప్రధానోపాధ్యాయురాలు జి. వెంకమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడేపల్లి రూరల్: విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మహానాడు కట్ట నుంచి మణిపాల్ హాస్పిటల్ వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈ అక్కుల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

ఈఎండీపీకి చినకాకాని జెడ్పీ విద్యార్థుల ఎంపిక

మంగళగిరి: ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఈఎండీపీ) రాష్ట్రస్థాయి కార్యక్రమానికి చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా మేనేజర్ ఆరాధ్య శర్మ కొనియాడారు. పాఠశాలను శుక్రవారం సందర్శించిన ఆమె ప్రోగ్రాం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. 21 వ శతాబ్దపు స్కిల్, వ్యక్తిగత అవగాహన, లక్ష్యం, ప్రణాళిక, సమాచార నైపుణ్యం, పరిస్థితుల్ని ఎదుర్కోవడం, సమస్య పరిష్కారం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈఎండీపీ ముఖ్య ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఫెసిలేటర్ డి. సుజాత, హెచ్ఎం కె. శాంతమ్మ పాల్గొన్నారు.

భగత్ సింగ్‌కు ఘన నివాళి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడతూ చిరునవ్వుతో రికంబం ఎక్కిన భగత్‌సింగ్ త్యాగం నిరుపమానమైనదని కొనియాడారు.